బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అరెస్టు.. విడుదల

హిమాయత్‌నగర్,సెప్టెంబర్ 23: గాంధీ దవాఖానలో పేదలకు అందుతున్న వైద్యసేవలు, పరిస్థితులను అధ్యయనం చేసేందుకు వెళ్లిన నిజ నిర్ధారణ కమిటీ సభ్యులు బీఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అధ్యక్షుడు మాగంటి గోపినాథ్, ఎమ్మెల్యే సంజయ్, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌ను పోలీసులు అడ్డుకుని వారిని అరెస్ట్ చేశారు. నారాయణగూడ పోలీస్‌స్టేషన్‌కు తరలించి రెండు గంటల పాటు కూర్చొబెట్టిన పోలీసులు అనంతరం విడుదల చేశారు.

వచ్చే నెల 5న గద్దర్ విగ్రహావిష్కరణ సభ

ఖైరతాబాద్, సెప్టెంబర్ 23 : గద్దర్ గళం ఆధ్వర్యంలో అక్టోబర్ 5న నాగర్‌కర్నూల్ జిల్లా ఆమ్రాబాద్ మండలం, మన్ననూర్ గ్రామంలో ప్రజా యుద్ధనౌక గద్దర్ విగ్రహావిష్కరణ సభ జరుగుతుందని గద్దర్ కుమార్తె వెన్నెల తెలిపారు. సోమవారం సాయంత్రం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సభకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రజాగాయకుడు ఏపూరి సోమన్న, కాంగ్రెస్ నేత కె. భరత్, గద్దర్ గళం ప్రధానకార్యదర్శి పసునూరి రవీందర్ పాల్గొన్నారు.

ప్రజావాణికి మూడు ఫిర్యాదులు

బండ్లగూడ, సెప్టెంబర్ 23 : రాజేంద్రనగర్ సర్కిల్ ప్రజలు సోమవారం వివిధ సమస్యలపై ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. 3 ఫిర్యాదులు వచ్చినట్లు రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ ఉపకమిషనర్ రవికుమార్ తెలిపారు. ఆయా ఫిర్యాదులను అధికారులు పరిష్కరిస్తారని ఆయన పేర్కొన్నారు.

ప్రజలకు ఇబ్బంది కల్గకుండా పారిశుధ్య పనులు

• రాజేంద్రనగర్ సర్కిల్ ఉపకమిషనర్ రవికుమార్

మైలార్‌దేవ్‌పల్లి, సెప్టెంబర్ 23: వర్షాలకు ప్రజలు ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని రాజేంద్రనగర్ సర్కిల్ ఉపకమిషనర్ రవికుమార్ సూచించారు. ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, కాలనీల్లో నిలిచిన వర్షపు నీరు, డ్రైనేజీలను పరిశీలించేందుకు సోమవారం ఆయన మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో పర్యటించారు. కాటేదాన్, గగన్‌పహాడ్, గణేశ్‌నగర్, శాంతినగర్, దుర్గానగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి సమస్యలను పరిశీలించారు. ఈసందర్భంగా సిబ్బందితో దగ్గరుండి పనులు చేయించారు. ఎయిర్ టెక్ మిషన్ సాయంతో రోడ్లపై డ్రైనేజీ మ్యాన్ హోల్స్‌ను క్లీన్ చేయించారు. అదేవిధంగా రోడ్లపై నిలిచిపోయిన వరద నీటిని మోటర్ల సాయంతో తొలగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వర్షాలకు ప్రజలు ఇబ్బంది పడకుండా అధికారులు, సిబ్బంది సహాయక చర్యలు చేపడుతున్నారన్నారు. దెబ్బతిన్న రోడ్లకు ప్యాచ్‌వర్క్ పనులను చేపడతామని చెప్పారు. ప్రజలు డ్రైనేజీల్లో చెత్తచెదారం, వ్యర్థాలు వేయవద్దని సూచించారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఉపకమిషనర్‌కు వినతి

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో పలు సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్.ధనుంజయ్ అన్నారు. సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో ఉపకమిషనర్ రవికుమార్‌ను కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ధనుంజయ్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్లు పూర్తిగా కొట్టుకుపోయాయన్నారు. బాబుల్‌రెడ్డినగర్‌లో సీసీ రోడ్లు లేక నడిచేందుకు సైతం వీలు లేకుండాపోయిందన్నారు. సిమెంట్ పోల్స్ కుంగిపోయి ఉన్నాయన్నారు. నర్సాబాయి కుంటలో సుందరీకరణ పనులను వెంటనే చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ఎం.ఓంప్రకాశ్, సహదేవ్ తదితరులున్నారు.

దుర్గానగర్‌లో డ్రైనేజీలను శుభ్రపరిచే పనులను పరిశీలిస్తున్న ఉపకమిషనర్ రవికుమార్

సర్కిల్ కార్యాలయంలో ఉపకమిషనర్ రవికుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

దేశంలో 58.4 మిలియన్ల పెండింగ్ కేసులు

• తమిళ నాడు మాజీ గవర్నర్ రామ్మోహన్‌రావు

ఖైరతాబాద్, సెప్టెంబర్ 23 : దేశంలో వివిధ కోర్టుల్లో 58.4 మిలియన్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని తమిళనాడు మాజీ గవర్నర్, ఉమ్మడి రాష్ట్ర విశ్రాంత డీజీపీ పీఎస్ రామ్మోహన్‌రావు అన్నారు. సోమాజిగూడలోని అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా సమావేశ మందిరంలో 'స్టేట్ ఆఫ్ క్రిమినల్ జస్టిస్ ఇన్ ఇండియా' అనే అంశంపై, ప్రొఫెసర్ వేణుగోపాల్ రావు స్మారకోపన్యాస సభ ఆస్కీ డీజీ డాక్టర్ ఎన్. రమేశ్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన రామ్మోహన్‌రావు మాట్లాడుతూ.. దేశంలో 80 శాతం క్రిమినల్ కేసులే ఉంటున్నాయని, అందులో లక్షల కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అదేవిధంగా ప్రతి ఏడాది 60 శాతం వివిధ కేసులు మాత్రమే పరిష్కారమవుతున్నాయని, మిగతా 40 శాతం కేసులు మరో ఏడాదికి వాయిదా పడుతున్నాయన్నారు. ప్రస్తుతం భారత ప్రభుత్వం తీసుకువచ్చిన బీఎన్ఎస్ చట్టంలో కొంత మార్పులు జరిగాయన్నారు. ఆస్కీ కోర్ట్ ఆఫ్ గవర్నర్స్ చైర్మన్ కె. పద్మనాభయ్య మాట్లాడుతూ.. దివంగత వేణుగోపాల్‌రావు పరిశోధనాత్మక పోలీస్ అధికారి అని కొనియాడారు. తెలుగు రాష్ట్రాల్లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నేరపరిశోధన, శాంతి భద్రతల పరిరక్షణ జరగడం విశేషమన్నారు.

సభలో మాట్లాడుతున్న రామ్మోహన్‌రావు

మణికొండలో హ్యాండ్లూమ్, హ్యాండిక్రాఫ్ట్ మేళా

మణికొండ, సెప్టెంబర్ 23: ఆల్ ఇండియా హ్యాండ్లూమ్, హ్యాండిక్రాఫ్ట్ మేళా మణికొండ రోడ్ నంబర్-2 షిర్డీసాయి నగర్‌లోని సుందర్‌గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. మేళాలో వివిధ రకాల వస్త్రాలు, వన్ గ్రామ్ గోల్డ్ జ్యువెల్లరీ ప్రదర్శన, అమ్మకం ఉంటుందని, అన్ని డెబిట్, క్రెడిట్ కార్డ్స్ చెల్లింపులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 9533142271 నంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

జాతీయ స్థాయి చెస్ పోటీలకు శివాంశిక

మైలార్‌దేవ్‌పల్లి, సెప్టెంబర్ 23: విద్యార్థులు చిన్నప్పుడే లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు నిరంతరం కష్టపడాలని చెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేఎస్ ప్రసాద్,అత్తాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలతసాయి ప్రసాద్ అన్నారు. శని, ఆదివారాల్లో నగరంలోని లాల్ బహదూర్ స్టేడియంలో జరిగిన చెస్ పోటీల్లో శివాంశిక ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో శివాంశికను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అక్టోబర్ 3 నుంచి 13 వరకు తమిళనాడులో జరిగే జాతీయ స్థాయి పోటీలకు శివాంశిక ఎంపిక కావడం గర్వంగా ఉందన్నారు. ప్రముఖ చెస్ క్రీడాకారుడు అమిత్ పాల్ సింగ్ వద్ద ఆమె శిక్షణ తీసుకుంటుందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని పోటీల్లో పాల్గొని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అత్తాపూర్ ఉన్నత పాఠశాలలో శివాంశికను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

లబ్ధిపొందేందుకే బీజేపీ,ఎంఐఎం పరస్పర ఆరోపణలు

హిమాయత్‌నగర్, సెప్టెంబర్ 23: రాజకీయంగా లబ్ధిపొందేందుకు బీజేపీ, ఎంఐఎం పార్టీలు పరస్పర ఆరోపణలు చేసుకుంటున్నాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఈటీ నరసింహ సోమవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ఇందులో భాగంగానే ఎంఐఎం కాలేజీలు ఉగ్రవాదులకు అడ్డగా మారాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలే నిదర్శనమన్నారు. నిజంగా ఉగ్రవాదులు ఎక్కడున్నారో? బండి ప్రజలకు చెప్పాలన్నారు. గత 10 ఏండ్లుగా బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్ష రాజకీయ నాయకులపై సీబీఐ, ఈడీ,ఐటీ వంటి సంస్థలచే దాడులు చేయించి బీజేపీలోకి ప్రత్యక్షంగా చేర్చుకుంటున్నాయన్నారు. ఆ రెండు రాజకీయ పార్టీలు ప్రజలను మతం ఆధారంగా చీల్చి తమ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నాయని ఆరోపించారు.

బ్యాంకు పెన్షనర్ల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలి

హిమాయత్‌నగర్, సెప్టెంబర్ 23: బ్యాంకు పెన్షనర్ల సంక్షేమం కోసం చర్యలు తీసుకోవాలని అఖిల భారత బ్యాంక్ ఆఫ్ బరోడా విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.జానకిరామ్ డిమాండ్ చేశారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం హిమాయత్‌నగర్‌లోని బ్యాంక్ ఆఫ్ బరోడా హైదరాబాద్ జోనల్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా జానకిరామ్ మాట్లాడుతూ.. బ్యాంక్ ఆఫ్ బరోడాలో పనిచేసి పదవీ విరమణ పొందిన ఉద్యోగులు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారన్నారు. తమ సమస్యలను పరిష్కరించడంలో బ్యాంకు యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షన్ సవరణ చేసి ఆరోగ్య బీమా ప్రీమియం తగ్గించి జీఎస్టీ ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం జోనల్ జనరల్ మేనేజర్ రితేశ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం నేతలు పి.రఘురామిరెడ్డి, సుచిత్ర, జ్ఞానేశ్వర్, హనుమంతరావు, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హిమాయత్‌నగర్‌లోని బ్యాంక్ ఆఫ్ బరోడా కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న పెన్షనర్లు

30న యువజనోత్సవాలు

సిటీబ్యూరో, సెప్టెంబర్ 23 (నమస్తే తెలంగాణ): ఈనెల 30న సికింద్రాబాద్ బోట్స్ క్లబ్‌లోని యువజన సర్వీసుల శాఖ ప్రాంగణంలో యువజనోత్సవాలు, జిల్లా స్థాయి సైన్స్ మేళా నిర్వహిస్తున్నట్టు హైదరాబాద్ జిల్లా యువజన క్రీడా అధికారి సుధాకర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 15 నుంచి 29 ఏండ్ల అభ్యర్థులు తమ దరఖాస్తులను లక్డీకపూల్‌లోని స్నేహ సిల్వర్ జూబ్లీ భవన్‌లో ఉన్న యువజన కార్యాలయంలో ఈనెల 27లోపు దరఖాస్తులు సమర్పించాలని కోరారు. మరింత సమాచారం కోసం 040-23205577 నంబర్‌ను సంప్రదించాలని వివరించారు.

లూ కేఫ్‌ల పేరుతో అక్రమ వసూళ్లు..!

మీడియాతో మాట్లాడుతున్న టీపీసీసీ కోఆర్డినేటర్ సామ్యేల్ కార్తిక్

ఖైరతాబాద్, సెప్టెంబర్ 23 : గ్రేటర్‌లో ఏర్పాటు చేసిన లూ కేఫ్‌ల పేరుతో నిర్వహిస్తున్న ఓ సంస్థ అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నదని శేరిలింగంపల్లికి చెందిన టీపీసీసీ కోఆర్డినేటర్ సామ్యేల్ కార్తిక్ పేర్కొన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఆయన పలువురు లూ కేఫ్ నిర్వాహకులతో కలిసి మీడియాతో మాట్లాడారు. బహిరంగ మలమూత్ర విసర్జన నిర్వహించేందుకు లూ కేఫ్ పబ్లిక్ టాయిలెట్స్‌ను జీహెచ్ఎంసీ అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. అయితే లూకేఫ్‌ల నిర్వహణ బాధ్యతలు చూస్తున్న ఆ సంస్థ వారు ఓ కేఫ్ వద్ద నిర్వాహకుడి నుంచి రూ. 20వేల నుంచి లక్ష రూపాయల వరకు చేస్తున్నారన్నారు. వాస్తవానికి నిర్వాహకులు రూపాయి కూడా చెల్లించవద్దని జీహెచ్ఎంసీ స్పష్టం చేసిందన్నారు. అయినప్పటికీ ఆ సంస్థ వారు డబ్బులు చెల్లించకుంటే ఖాళీ చేయిస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం దీనిపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట సాయిగణేశ్, భరత్, అనిల్ తదితరులు ఉన్నారు.

క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ సతీశ్‌కు అరుదైన గౌరవం

ఖైరతాబాద్, సెప్టెంబర్ 23 : ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ సతీశ్ కత్తులకు అమెరికా ప్రెసిడెంట్స్ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు లభించింది. తెలంగాణకు చెందిన డాక్టర్ సతీశ్ ప్రస్తుతం అమెరికాలో అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిషియన్స్ ఆఫ్ ఇండియన్ ఆరిజన్ అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. క్యాన్సర్ వైద్యనిపుణుడిగా స్వచ్ఛందంగా సేవలందిస్తున్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా అమెరికా అధ్యక్ష కార్యాలయం వారు అమెరికా ప్రెసిడెంట్స్ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుకు ఎంపికచేశారు. సెనేటర్ జోయ్ చేతుల మీదుగా డాక్టర్ సతీశ్ ఈ అవార్డు అందుకున్నారు.

డాక్టర్ సతీశ్‌కు అమెరికా ప్రెసిడెంట్స్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు అందజేస్తున్న అమెరికా సెనేటర్ జోయ్

కరాటే పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులు

నగరంలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియం లో సోమవారం నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పలువురు విద్యార్థులు సత్తా చాటారు. ఇండివీజువల్ కటాస్ విభాగంలో చైత్రశ్రీ, అభిరామ్, వశిష్ట, రామ్‌చరణ్, హితేశ్, బంగారు పతకాలు, కావ్య రజత పతకం, టీం కటాస్ విభాగంలో శ్రీశాంత్,రామకృష్ణ, కృపాకర్ బంగారు పతకాలు, ఫైట్ విభాగంలో శ్రీశాంత్,కృపాకర్, రజత పతకాలు సాధించారు. విద్యార్థులను పాఠశాల హెచ్ఎం, కరాటే మాస్టార్ కుమారస్వామి తదితరులు అభినందించారు.

– జూబ్లీహిల్స్, సెప్టెంబర్ 23

మత్స్య కార్మిక సదస్సును విజయవంతం చేయాలి

శంషాబాద్ రూరల్, సెప్టెంబర్ 23 : మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నీరటి మల్లేశ్ కోరారు. సోమవారం శంషాబాద్ మండలం నర్కూడ గ్రామంలో మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర సదస్సు వాల్ పోస్టర్‌ను ఆయన విడుదల చేసి మాట్లాడా ఈనెల 25న రంగారెడ్డి జిల్లా ఇబ్రహిపట్నంలో జరిగే మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర సదస్సుకు జిల్లాలోని మత్స్య కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ప్రతి సొసైటీకి రూ. 10 లక్షలు ఇచ్చి నాణ్యమైన చెప పిల్లలు తెచ్చుకోవడానికి సహకరించాలని డిమాండ్ చేశారు. ముదిరాజ్ సంఘం నాయకులు కృష్ణముదిరాజ్, వెంకటేశ్‌ముదిరాజ్, పెంటయ్య, హరీశ్, రాములు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు ఆరోగ్య పరీక్షలు

శంషాబాద్ రూరల్, సెప్టెంబర్ 23 : పంచాయతీ కార్మికులు ఆరోగ్యంగా ఉండాలని నర్కూడ పీహెచ్‌సీ డాక్టర్ దివ్య తెలిపారు. సోమవారం శంషాబాద్ మండలంలోని సుల్తాన్‌పల్లి, నర్కూడ, కవ్వగూడ,చౌదర్‌గూడ గ్రామపంచాయతీల్లో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు నర్కూడ ఆరోగ్య కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దివ్య మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలంటే ముందు కార్మికులు ఆరోగ్యంగా ఉండాలన్నారు. వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేసినట్లు వివరించారు. కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది, పంచాయతీ కార్మికులు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నర్కూడ ఆరోగ్య కేంద్రంలో పంచాయతీ కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

మహిళ అదృశ్యం

అదృశ్యమైన రమావత్ బద్ది(ఫైల్)

శంషాబాద్ రూరల్, సెప్టెంబర్ 25 : శంషాబాద్ ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం ఓ మహిళ అదృశ్యమైంది. సీఐ బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా బీజినేపల్లి మండలం చంద్రమ్మతండాకు చెందిన రమావత్ బద్ది(45) అనారోగ్యంతో బాధపడుతుండటంతో ఆమె అన్న జటావత్ జయబాబు ఆమెను ఈ నెల 21న హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చూపించాడు. తిరిగి స్వగ్రామానికి పంపించేందుకు ఎంజీబీఎస్‌లో సాయంత్రం 5.30 గంటలకు నాగర్‌కర్నూల్ ఎక్స్‌ప్రెస్ బస్సు ఎక్కించి తాను గొపన్‌పల్లితండాలోని ఇంటికి వెళ్లాడు. సాయంత్రం 7.30 గంటలకు తన చెల్లెలుకు ఫోన్ చేయగా వేరే వ్యక్తి ఎత్తి ఆమె శంషాబాద్‌లో పిచ్చి పిచ్చిగా చేస్తున్నదని చెప్పాడు. వెంటనే వచ్చి తీసుకువెళ్లిండని ఫోన్ కట్ చేశాడు. దాంతో తాము అక్కడకు వెళ్లి చూడగా కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ వివరించారు.

అత్తాపూర్ గురుద్వార్ అధ్యక్షుడిగా చేతన్‌సింగ్

మైలార్‌దేవ్‌పల్లి, సెప్టెంబర్ 23: అత్తాపూర్ గురుద్వార్ అధ్యక్షుడిగా సర్దార్ చేతన్‌సింగ్ షికారీ ఎన్నికయ్యారు. సోమవారం నిర్వహించిన ఎన్నికల్లో సర్దార్ సుఖ్‌దేవ్‌సింగ్‌పై ఆయన 221 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు సిక్కు కుటుంబాలకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముస్లిం, మైనార్టీ, క్రిస్టియన్‌ల మాదిరిగానే సిక్కుల కోసం మైనార్టీ సెల్ సపరేట్‌గా ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సిక్కు కుటుంబాలకు రావాల్సిన ప్రయోజనాలను సాధించి స్తానని అన్నారు. కార్యక్రమంలో తరుణ్‌జీత్ సింగ్ తదితరులు ఉన్నారు.

మహిళ లు సమాజాభివృద్ధికి పాటుపడాలి

• రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్

మణికొండ, సెప్టెంబర్ 23: మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ అన్నారు. ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో, మెప్మా వారి సౌజన్యంతో నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్‌లో పర్యావరణ రహిత విస్తరాకుల తయారీ కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రంగారెడ్డి జిల్లాలోనే మొట్టమొదటిగా మహిళా సభ్యులచే శ్రీలక్ష్మీ స్వయం కృషి పర్యావరణ విస్తరాకుల తయారీ కేంద్రాన్ని ప్రారంభించడం అభినందనీయమన్నారు. పర్యావరణానికి మేలు చేసే విస్తరాకులు తయారు చేయడం సంతోషకరమన్నారు. వీరి స్ఫూర్తితో ఇతర మహిళా సంఘాల సభ్య లంతా ఇందిరా మహిళా శక్తి పథకాన్ని ఉపయోగించుకుని స్వయం సమృద్ధి సాధించాలన్నారు. మహిళల అభివృద్ధికి తనవంతుగా సహకరిస్తానన్నారు. కార్యక్రమంలో నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణ, వైస్ చైర్మన్ గోపాల విజయబాబు, కమిషనర్ టి.కృష్ణమోహన్‌రెడ్డి, మెప్మా పీడీ మల్లేశ్వరి, కౌన్సిలర్లు విజేత, అమరేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రావు, లక్ష్మీ ప్రవల్లిక, యాదమ్మ, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ డీఈ, ఏఈ, మేనేజర్, మెప్మా ఏడీఎంసీ, టీఎంసీ, ఆర్పీలు, డ్వాక్రా మహిళలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఖానాపూర్‌లో విస్తరాకుల తయారీ యంత్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ నాగపూర్ణ, పాల్గొన్న మహిళా సంఘం సభ్యులు

శంషాబాద్-షాబాద్ రోడ్డుపై ఆటో బోల్తా..

• రోడ్డుపై గుంతలే కారణమంటున్న వాహనదారులు

శంషాబాద్ రూరల్, సెప్టెంబర్ 23 : శంషాబాద్-షాబాద్ రోడ్డుపై కవేలిగూడ చౌరస్తా వద్ద రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. సోమవారం సాయంత్రం శంషాబాద్ వైపు నుంచి షాబాద్ వైపు పాల్‌సీలింగ్ సామాన్లతో వెళ్తున్న ఆటో బోల్తా కొట్టింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ఎలాంటి నష్టం జరగలేదు. అయితే వారం రోజులుగా రోజూ వర్షం కురవడంతో ఇక్కడ గుంతలపై వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కవేలిగూడ చౌరస్తా వద్ద మూలమలుపుతో పాటు రోడ్డులో దాదాపు రెండుఫీట్ల లోతు గుంతలు పడి రాకపోకలకు ఇబ్బందిగా మారిందని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

శంషాబాద్-షాబాద్ రోడ్డులో కవేలిగూడ వద్ద బోల్తాపడిన ఆటో

కార్మికులకు కనీస వేతనాలు అందజేయాలి

మణికొండ, సెప్టెంబర్ 23: సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయని గండిపేట మండల కన్వీనర్ డప్పు ప్రవీణ్‌కుమార్, నార్సింగి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఎంప్లాయీస్ కార్యదర్శి జనార్దన్‌రెడ్డి అన్నారు. నార్సింగి చౌరస్తాలో సోమవారం బ్లాక్ డే నిర్వహించారు. ఈసందర్భంగా వారు మా ట్లాడుతూ.. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కార్మికులందరికీ కనీస వేతనం రూ. 26 వేలు అందజేయాలన్నారు. ఇన్స్యూరెన్స్, పీఎఫ్, సౌకర్యం కల్పించాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటీకరణను ఆపాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, బొగ్గు బ్లాక్‌లకు వేలం వేయడాన్ని నిలిపివేయాలన్నారు. ఈనెల 30న లేబర్ ఆఫీస్ ముట్టడిస్తున్నామని, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో మహిపాల్‌యాదవ్, అహ్మద్, వీరేశం, శ్రీనివాస్, పురుషోత్తంచారి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఎంబీఏ (టీఎం), ఎంబీఏ (ఈవినింగ్) ప్రవేశాల నోటిఫికేషన్

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 23: ఓయూ పరిధిలోని ఎంబీఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్-ఈవినింగ్), ఎంబీఏ (పార్ట్‌టైం-ఈవినింగ్) కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైంది. ఓయూ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం సెమిస్టర్ విధానంలో అందజేసే ఈ కోర్సుల్లో చేరేందుకు ప్రవేశ పరీక్షకు హాజరవ్వాల్సి ఉంటుందని ఓయూ డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ ఇంచార్జి డైరెక్టర్ ప్రొఫెసర్ పి.జలపతి తెలిపారు. పరీక్షకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు చెప్పారు. తమ వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాలను డౌన్‌లోడ్ చేసుకొని, నియమిత ఫీజు రశీదుతో సహా తమ కార్యాలయంలో అక్టోబర్ 19లోగా సమర్పించాలని పేర్కొన్నారు. రూ.500 అపరాధ రుసుముతో అక్టోబర్ 24వ తేదీవరకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. పరీక్షను అక్టోబర్ 27వ తేదీన నిర్వహిస్తామని తెలిపారు. పై రెండు కోర్సులూ ఈవినింగ్ కోర్సులేనని చెప్పారు. టెక్నాలజీ మేనేజ